క్లుప్తంగా

కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్ర

సంస్థాన్ నారాయణపురం: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర గురువారం మండలంలోని కోతులాపురం, గుడిమల్కాపురం, కొత్తగూడెం పుట్టపాక గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడా సామగ్రిని అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. గిఫ్ట్ ఫర్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్వేల్, గుజ్జ, మల్లారెడ్డిగూడెం, కోతులాపురం, సంస్థాన్ నారాయణపురంలోని యువజన సంఘాలకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, కూసుకుంట్ల సత్తిరెడ్డి, పల్లె గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మయ్య, జైపాల్‌రెడ్డి, భిక్షం, జక్కిడి యాదిరెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

తుర్కపల్లి: మిషన్ భగీరథ కార్మికుల వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 ఎస్సీ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు పోతరాజు జహంగీర్, సీఐటీయూ మండల కన్వీనర్ వెంకటేశం, జిల్లా నాయకులు మల్లేశం, కుమారస్వామి, సత్యనారాయణ, మహేశ్, శ్రీకాంత్, సురేశ్, రాజు, భాస్కర్, క్రిష్ణం రాజు, పట్నాయక్, ప్రవీణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వలిగొండ : ఈ నెల 10న హైదరాబాదులో నిర్వహించనున్న బీసీల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింహ స్వామి అన్నారు. గురువారం మండలకేంద్రంలో బీసీ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సింహగర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ మహేంద్ర, రాజీరు మల్లేశం ,నానాచెర్ల రమేష్, బాలాచారి, మహేందర్, వెంకటేష్, బుచ్చిబాబు, శ్రీనివాస్, శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో నాట్లు వేసి నిరసన



రోడ్డుపై నాటు వేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో బురదమయంగా మారిన వీధుల్లో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నాట్లు వేసి నిరసన తెలిపారు. సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ మిర్యాల భాస్కర్, అంబటి సురేందర్‌రెడ్డి, దోమలపల్లి నర్సింహ, కూనూరు వెంకటేశం, గుంజ రాధ సైదులు, ఏళ్ల సంతోష్‌రెడ్డి, అక్బర్, స్వామి, జెల్ల శ్రీనాదం పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల పంపిణీ

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో 33మంది గొల్లకురుమలకు గురువారం రెండో విడత సబ్సిడీ గొర్రెలను సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు శ్రీకాంత్, మొగులయ్య, దగిడ పరుశరాములు, సిహెచ్ రాజయ్య, కొమురయ్య, యాదగిరి ఉన్నారు.

ఎస్‌ఓటీ పోలీసుల దాడులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని మసీదుగూడెం గ్రామపంచాయతీ మధిర శేరిలా గ్రామంలో గురువారం ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన పాల వ్యాపారి అంజయ్య ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పాల పౌడర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

గుండాల : అర్హులకే దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సుద్దాల గ్రామానికి చెందిన పలువురు దళితులు గురువారం రోడ్డుపై రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బద్దుల శ్రీనివాస్, మబ్బు యాదగిరి, నర్సింహ్మా, కిష్టమ్మ, ఎర్ర యాదమ్మ, రేణుక పాల్గొన్నారు.

కనులపండువగా కృష్ణాష్టమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు యువత పోటీపడ్డారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : పూజలు నిర్వహిస్తున్న శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు



సంస్థాన్ నారాయణపురం : వేణుగోపాలస్వామి ఊరేగింపులో పాల్గొన్న యువకులు



చౌటుప్పల్ : ఉట్లు కొడుతున్న యువకులు



మోత్కూరు : ఉట్లు కొడుతున్న యాదవులు



భూదాన్‌పోచంపల్లి : ఉట్టికి పూజలు చేస్తున్న జెడ్పీటీసీ దంపతులు



భువనగిరి : పూజలు చేస్తున్న నాయకులు



బొమ్మలరామారం : ఉట్టి కొడుతున్న విద్యార్థులు



సంస్థాన్‌నారాయణపురం : మహ్మదాబాద్‌లో..

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



రామన్నపేట : పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడి రూపురేఖలు మారిపోయాయన్నారు. పల్లెల్లోని ప్రతిగడపకు ఏదోఒక సంక్షేమ పథకం అందిందన్నారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు ముద్రబోయిన శ్రీశైలం, మహంకాలి శ్రీకాంత్, ఉపేందర్, రాములు, ఎల్లయ్య, నాగరాజు శివకుమార్, మహేష్, శంకరయ్య, మత్స్యగిరి, శ్రీను, నవీన్, నరేష్, పవన్, కిషన్, ఆంజనేయులు, లింగస్వామి, మహేందర్, శివ, అజయ్, క్రిష్ణ, మంగమ్మ, రవి ఉన్నారు కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుండు రమేష్, నాయకులు ముక్కాముల శ్రీను, కిన్నెర మహేష్, నడిగోటి రమేష్, బోడ సైదులు, మెట్టు మధు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే

యాదగిరిగుట్ట: ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మోటకొండూర్ మండలం మాటూరు, ఆలేరు మండలం తూర్పుగూడెం, పిట్టలగూడెం, యాదగిరిగుట్ట మండలం అహ్మద్‌నగర్‌లకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బైరపాక ఉప్పలయ్య, జంపాల శ్రీను, అందె నరేష్, అందె నర్సింగ్‌రావు, పెరుమాళ్ల ముత్యాలు, మొగిలిపాక రాజు, కాలయ విజయ్,అనసూర్యలతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆయా మండలాల అధ్యక్షులు బొట్ల యాదగిరి, గంగుల శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా, వైస్ ఎంపీపీ మల్లేష్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీశైలం, తిరుమల రమేష్, ఎగ్గిడి ఎట్టమ్మ, సైకిలాబ్‌రెడ్డి, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు స్వామిగౌడ్, శ్రీధర్‌రెడ్డి, ఆశయ్య, రాంచందర్, స్వామి, దేవేందర్, శేఖర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రావి నారాయణరెడ్డికి ఘన నివాళి



ఆలేరురూరల్ : రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం): రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం రావి నారాయణ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, ఐలి సతయ్య, పరుశరాములు, ఆంజనేయులు, కిషయ్య, వెంకటేష్, ఐలయ్య, ప్రవీణ్, రవి, జానమ్మ, సరళ, పూలమ్మ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి వర్ధంతిని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పిల్లి శంకర్, కొండూరి వెంకటేష్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహ, బోయ మంకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలం కేంద్రంలో తెలంగాణ సాయిధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి వర్ధంతిని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావి నారాయణ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి జల్లి రాములు, నాయకులు జక్క దయాకర్‌రెడ్డి, కూరెల్ల మత్సగిరి, మారుపాక వెంకటేషం, యాస బుచ్చిరెడ్డి, సుల్తాన్ పురుషోత్తం పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం రావి నారాయణ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మాణిక్యం, ఆలేటి బాలరాజు, మల్లేష్, మధు, సిద్దులు, కుమారస్వామి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి వర్ధంతిని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, నాయకులు కోయ రాజు, రామచంద్రం, మూల పోచయ్య, బొద్దుల ఆదినారాయణ పాల్గొన్నారు.

మట్టి సేకరణలో ప్రజలంతా భాగస్వాములు కావాలి



బీబీనగర్ : మట్టిని సేకరిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి



మోత్కూరు : ప్రజల నుంచి మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్ : ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



తుర్కపల్లి: ఇంటింటికి మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

బీబీనగర్: నా దేశం – నా మట్టి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మట్టి సేకరణలో దేశ ప్రజలంతా భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట, జియాపల్లి గ్రామాల్లో గురువారం చేపట్టిన మట్టి సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, నాయకులు రాజేంధర్, చంద్రమౌళి, వినోద్, సాయి, సందీప్, శ్రీశైలం, సత్యనారాయణ, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఢిల్లీ అమృత వాటిక నిర్మాణం కోసం చేపట్టిన నా దేశం – నా మట్టి కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని కొలనుపాకలో మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొలనుపాక వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, మహేష్, సంగు భూపతి, మండల ఉపాధ్యక్షుడు అంకం రాజు, కుమ్మరిడ్ల లక్ష్మి, శంకర్, సతీష్, రామకృష్ణ, దశరథ, సందీప్, వెంకటేష్, సుభాష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: ఢిల్లీలో అమృత వాటిక నిర్మాణం కోసం చేపట్టి నా దేశం – నామట్టి కార్యక్రమానికి సహకరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నా దేశం– నా మట్టి కార్యక్రమంలో మండల కేంద్రంలో ఇంటింటికి పిడికెడు మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, నర్సింహులు, తరుణి శ్రీహరి, ఆకుల భాస్కర్, వేణు, క్రిష్ణ, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, వంశీ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఢిల్లీలో నిర్మించనున్న అమృత వాటిక కోసం చేపట్టిన నా దేశం– నా మట్టి కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం చేపట్టిన మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి,వంశీ రెడ్డి, ముక్కెర్ల గణేష్, భూపాల్, నర్సింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ఢిల్లీలో అమృతవాటిక నిర్మాణం కోసం చేపట్టిన నా దేశం –నా మట్టి కార్యక్రమానికి సహకరించాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడెం రామచంద్రయ్య అన్నారు. గురువారం తెలంగాణ మలిదశ అమరుడైన శ్రీకాంత్ చారి స్వగ్రామం పొడిచేడుతో పాటు పాలడుగు గ్రామంలో నా దేశం – నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, నాయకులు ధీటి సందీప్, మేడబోయిన యాదగిరి, సజ్జనం మనోహర్, నర్సింగ్, మహేష్, సతీష్, గూదె మధుసూదన్, తిరుమలేష్, బాలనర్సయ్య, బండ నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్ల త్యాగాలు మరువలేనివి

చౌటుప్పల్ : దేశ సేవ కోసం అమరులైన వీర జవాన్ల త్యాగాలు మరువలేనివని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మండల వ్యాప్తంగా గురువారం నా దేశం –నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సేకరించిన మట్టికి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల, మున్సిపల్ అధ్యక్షుడు రిక్కల సుధాకర్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, దాసోజు భిక్షమాచారి, అర్థ వెంకట్ రెడ్డి, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, కృష్ణ, రాజపేట అశోక్, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, చినుకని మల్లేషం, రవీందర్, దశరథ, దుర్గయ్య, గణేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు



మోత్కూరు : నిరసన తెలుపుతున్న నాయకులు

ఆలేరురూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, చంద్రశేఖర్, సత్యరాజయ్య, మల్లేషం, తులసయ్య, బాలరాజు, లక్ష్మణ్, అశోక్, అంజయ్య, శంరయ్య, యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో నల్ల వస్త్రాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, కనకయ్య, కురిమెటి యాదయ్య, దడిపల్లి ప్రభాకర్, బండి రవి, మెతుకు సాయిలు, రాములమ్మ, ఎల్లయ్య, రాములు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : ఈ నెల 13, 14తేదీల్లో మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్వహించున్న మండల స్థాయి సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం బస్వాపురం గ్రామంలో శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులకు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, మండల కమిటి సభ్యులు రాసాల వెంకటేష్, నాయకులు నరాల చంద్రయ్య, ఉడుత విష్ణు, బాల నర్సింహ, భాస్కర్, దేవేందర్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బీబీనగర్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల 2010–2011 బ్యాచ్‌కు పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, శివలింగం, రమేష్, ఉపేంధర్, శంకర్, రాజు, స్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా మహేందర్

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కోకన్వీనర్‌గా మండలంలోని సాయిగుడెం గ్రామానికి చెందిన బైరి మహేందర్ గౌడ్ నియమిస్తూ గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డమీది రవీందర్‌గౌడ్, మల్లేషం, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేష్, రాంనర్సయ్య, భానుచందర్, శ్రీనివాస్, ప్రవీణ్, సంతోష్, స్వామి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న మెతుకు సైదులు

భువనగిరి : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రస్తుతం ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి ఉద్యోగికి జీవితా బీమా కింద రూ. 10 లక్షలు, ఆరోగ్య బీమా కింద రూ. 5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో టీఎస్‌యూటీఎఫ్ కోశాధికారి ఇటికాల మల్లేశం, జిల్లా అడిట్ కమిటి కన్వీనర్ జీవి రమణారావు, సీనియర్ నాయకులు డివి ఋషీలు ఉన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జేఏసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాండరి, భాస్కర్, తిరుపతి, శ్రీహరి, విశ్వరూపం, సంగీత, సునీత, బాలయ్య, జహంగీర్, బాలయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

మోత్కూరు : తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సమావేశంలో దండ శ్రీనివాస్‌రెడ్డి, కె.నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాస్, మేడబోయిన యాదగిరి, రాజు, మనోహర్, దీటి సందీప్, సతీష్‌కుమార్, మధుసూదన్‌లు ఉన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

ఆత్మకూరు(ఎం): ఇటీవల కురిసిన వర్షాలతో మండలంలోనిని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పలు గ్రామాల్లో పత్తి పంటలు నీట మునిగాయి. బిక్కేరులో చేపలు వస్తుండటంతో చేపల వేటతో బిక్కేరు వాగు సందడిగా మారింది.



ఆత్మకూరు(ఎం): కల్వర్టుపై నుంచి ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన కొండె నాగమ్మ మృతిచెందింది. బొక్కవెంకట నర్సింహ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థికసాయాన్ని గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. పహిల్వాన్ పురంలో అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న పతేపు శంకరయ్య కు అదే గ్రామానికి చెందిన ఎలిమినేటి జంగా రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన నిరుపేద పొరుపల్లి నాగరాజు, స్వాతిల కుమారుడు చంద్రశేఖర్‌కు వైద్యం చేయించేందుకు పటాన్ చెరువు తహసీల్దార్ మంచె పరమేష్ రూ.1.20 లక్ష ఆర్థికసాయం అందిస్తానని హామీ ఇచ్చారు. గురువారం తక్షణసాయంగా పంపిన రూ.20 వేలను ప్రజా భారతి మాజీ అధ్యక్షుడు టి.ఉప్పలయ్య అందజేశారు.

గుండాల : మండలంలోని రామారం గ్రామానికి చెందిన మల్లెపాక బక్కమ్మ ఇటీవల మృతి చెందింది. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు : ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

చేనేతలకు చేనేత మిత్ర పథకం వర్తింపజేయాలి

మోత్కూరు : చేనేత కార్మికులకు చేనేత మిత్ర పథకాన్ని వర్తింపజేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో, మోత్కూరులోని పద్మశాలీ కాలనీలో చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు గంగుల సత్తయ్య, పసునూరి నారాయణ, కస్తూరి సంజీవ, గుర్రం రేవతి, పెండెం రాజారాం, కస్తూరి రామ, పసునూరి రమేష్, రేగోటి సత్యనారాయణ, రేగోటి శ్రీను పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే : ఎమ్మెల్యే



హర్షవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

చౌటుప్పల్ : సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని గురువారం ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాధవరెడ్డి, బొడిగె బాలకృష్ణ, ఊడుగు రమేష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

మోత్కూరు : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రజా భారతి పూర్వ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయురాలు మర్రి జయశ్రీని గురువారం స్థానిక గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి వెంకన్న, సలహాదారుడు ఎస్.ఎన్.చారి, కాంబోజి మహేందర్, బయ్యని రాజు, ఉప్పలయ్య, మెరుగు మల్లేషం, బోళ్ల హనుమంతు, ఈ.రాంప్రసాద్, సజ్జనం మనోహర్, కూరెళ్ల యాకస్వామి, పుట్ట సైదులు, ఆవుల సైదులు, బాబుచారి పాల్గొన్నారు.